## ఉరేసుకుని యువతి ఆత్మహత్య

**మొయినాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** తనను ప్రేమించిన వాడు వేరొక యువతిని పెళ్లి చేసుకోవడంతో తట్టుకోలేక ఒక యువతి తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేతిరెడ్డిపల్లిలో ఈ సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేతిరెడ్డి పల్లికి చెందిన బజార్ చంద్రయ్య మూడో కుమార్తె అపర్ణ (20) కేతిరెడ్డిపల్లిలో ఒక స్కూల్లో ప్రైవేటు టీచర్‌గా పని చేస్తోంది. అదే గ్రామానికి చెందిన బజార్ శివ (24) అపర్ణను కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. అపర్ణను పెళ్లి చేసుకుంటానని నమ్మబలిక వేరే గ్రామానికి చెందిన తన మేనమామ కుమార్తెను పెళ్లి చేసుకున్నాడు. దీంతో తనను మోసం చేశాడని ఆవేదనతో అపర్ణ ఉరివేసుకుంది. శివ మోసం చేయడం వల్లే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని తండ్రి చంద్రయ్య మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మూర్తిహోమాలు, పూర్ణహుతి, యంత్ర ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట తదితర కార్యక్రమాలు వేదపండితులతో చేయించారు. బోనాలతో బొడ్రాయి వద్దకు మహిళలు ఊరేగింపుగా బయలుదేరి తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.


లింగారెడ్డిగూడెంలో ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్థులు

# ప్రమాదకరంగా మేడ్చల్ రైల్వే వంతెన నిర్మాణ పనులు

## -అసంపూర్తి పనులతో సమీప ఇండ్లు కూలిపోయే ప్రమాదం - ఆందోళనలో ప్రజలు

**మేడ్చల్, జూన్ 6. ప్రభాతవార్త ః** మేడ్చల్‌లో నత్తనడకన సాగుతున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రజలకే ముప్పు ఏర్పడే విదంగా మారాయని పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మేడ్చల్ పట్టణంలోని రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించినా ఇంతరకు పూర్తి కాలేక, ముందుకు సాగక నిర్మాణ దశలోనె ఉన్నాయి. మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఈ గేటు మీదుగా సుమారు 10 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రైలు వచ్చిన సమయంలో గేటు వేయడంతో ప్రజలకు ఇబ్బందిగా మారుతుందనే ఉద్దేశ్యంతో వంతెన నిర్మాణంకోసం అధికారులు సందర్శించి, సర్వే చేపట్టి అన్ని విషయాలను క్షణ్ణంగా పరిశీలించి ఆమోదం తెలిపి పనులను ప్రారంభించారు. పనులు నడుస్తున్న కారణంగా రాకపోకలు బంద్ చేయడంతో స్టేషన్ పక్కనే ఉన్న చిన్న పాటి కాలినడక కోసం ఏర్పాటు చేసిన వంతెన గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు తిరుగతున్నాయి. ఈ క్రమంలో పలు మార్లు ప్రమాదాలు జరిగి పలువురు గాయాల పాలయ్యారు. వర్షాకాలంలో గజంలోతు నీరు పారుతున్నా అందులోంచే రాకపోకలు సాగించి ఇబ్బందుల పాలయ్యారు. ముఖ్యంగా విద్యార్థుల పాట్లు చెప్పరాని విదంగా


మేడ్చల్‌లో ప్రమాదకరంగా మారిన రైల్వే వంతెన కోసం తీసిన గుంత

మారాయి, భూట్లు చేతపట్టుకుని బ్యాగును నెత్తిమీద పెట్టుకుని చిన్నపాటి వంతెన గుండా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది, వర్షాలు పడితే మళ్లీ వారి భాదలు తప్పేటట్లు లేవని తల్లిదండ్రుల ఆరోపనలు ఉన్నాయి, కాగా ప్రారంభ దశలో కొంతమేర వంతెన నిర్మాణ పనులను చురుకుగా సాగినా మిషన్ భగీరథ పైపు లైన్ అడ్డుగా ఉందని సంవత్సరానికి పైగా పనులు నిలిపివేశారు. దీంతో స్థానిక నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టి ధర్నాలు సైతం చేశారు. అయినా అటు అధికారులకు గాని, ఇటు ప్రజా ప్రతినిధులకు గాని ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. గేటు మూత పడటంతో అత్యవసర సమయంలో వెలుపలి గ్రామాల ప్రజలు మేడ్చల్ రాలేక కష్టాల పాలయ్యారు. పక్కనే ఉన్న గిర్మాపూర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి అనే వ్యక్తి ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆలస్యం కావడంతో గుండె పోటుతో మరిణించాడు. తీవ్ర ఇబ్బందులతో ప్రజలు కష్టాలు పడుతూనె ఉన్నారు. ఇటీవల మేడ్చల్ మున్సిపల్ సహకారంతో నిధులు వెచ్చించి పైపు లైనును సరిచేయడంతో తిరిగి పనులను ప్రారంభించారు. కానీ ఇక్కడ కాంట్రాక్టు తన ఇష్టానుసారం తవ్వకాలు చేయడంతో పక్కనే ఉన్న ఇండ్లకు ముప్పు ఏర్పడే అవకాశం నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపడుతున్న పనుల్లో బాగంగా గేటుకు గిర్మాపూర్ వైపు తవ్వకాలు జరిపి అలాగే వదిలివేయడంతో ఎప్పుడు మట్టి కూలుతుందోననే భయంతో ఉన్నారు. లోతుగా తవ్వకాలు చేపట్టి ఎలాంటి గోడ కట్టకుండా ఉందని, వర్షాలు కురుస్తే మట్టికూలి కిందకు జారితే సమీప ఇండ్లు సైతంకూలిపోయే ప్రమాదం ఉందని సమీప ఇండ్ల యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైె సంబందిత అధికారులు దృష్టి సారించి తవ్వకాలు జరిపిన చోట గోడ కట్టించే విదంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతుండగా ,వంతెన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,జూన్ 06, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 8న ఊరూరా చెరువుల పండగను గ్రామాలలోని అన్ని చెరువుల వద్ద పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో బుధవారం నిర్వహించే సాగునీటి దినోత్సవం,గురువారం నిర్వహించే ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బుధవారం రోజున అన్ని నియోజకవర్గాలలో వెయ్యి మందికి తగ్గకుండా సాగునీటి రంగంలో సాధించిన ప్రగతిని వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గురువారం అన్ని గ్రామ పంచాయతీలలో చెరువుల పండుగ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో బృంధాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బృంధాలలో గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉండాలన్నారు. ప్రతి గ్రామం నుంచి డప్పులు, బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి చెరువుల వద్దకు చేరుకోవాలని అన్నారు. చెరువుల వద్ద పరిశుభ్రత, విద్యు దీపాల అలంకరణ, టెంట్లు, మైకులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. చెరువు కట్ట వద్ద గ్రామ దేవతలైన కట్ట మైసమ్మ పూజలు నిర్వహించాలని సూచించారు. ఊరూరా చెరువుల పండుగ ు పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, అందుకోసం అధికారులందరూ రాత్రి గ్రామాలలో బస చేసి ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. చెరువుల వద్ద రాత్రిపూట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశాఖ అధికారులు అన్ని గ్రామాలలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎం ల ు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మంసాహారంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. చెరువు గట్లపై పండగ వాతావరణం ప్రతిబింబించేలా కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలి

## -జడ్పీచైర్‌పర్సన్ సునీతామహేందర్ రెడ్డి




**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** యువత పరిశ్రమలను స్థాపించుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని వికారాబాద్ జిల్లా చైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా లబ్దిపొందిన లబ్ధిదారులు ట్రాక్టర్లు,ఆటోలు ఇతర వాహనాలతో బ్రూంగి ఇంటర్నేషనల్ స్కూల్ నుండి సభాస్థలానికి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలను వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి తేజ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీచైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ....యువతను పారిశ్రామిక రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు.మహిళలు కూడా పరిశ్రమల ఏర్పాట్లు ముందు భాగాన ఉండాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...స్వయం కృషి,పట్టుదల కసితో పని చేస్తే ఏదైనా సాధ్యమన్నారు.ఎలాంటి పనినైనా తమకు ఇష్టంగా మలుచుకొని పనిచేస్తే ఫలితం తప్పకుండా లభిస్తుందని కలెక్టర్ అన్నారు.అదేవిధంగా బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ...నీళ్లు,నిధులు,నియామకాల కొరకు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పరిశ్రమల నెలకొల్పుకునేందుకు పెద్ద మొత్తంలో రాయితీలను అందించి ఔత్సాహికులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.జడ్పివైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో సరళికృతమైన విధానాన్ని ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతుందని అన్నారు.అనంతరం వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు మెమొంటోళ్లను అందించి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ శాఖ జిల్లా మేనేజర్ వినయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్,బంట్వారం జడ్పిటిసి సంతోష,వీఆర్ఓ అశోక్ కుమార్,వికారాబాద్ ఆర్డిఓ విజయ్ కుమారి ,డిక్కీ సంస్థ జిల్లా అధ్యక్షుడు చైతన్య,ఇడిస్ట్రిక్ట్ మేనేజర్ మహేశ్వరంలతో పాటు జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు,వివిధ బ్యాంక్ అధికారులు,లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

### -ఐదు కిలోల 382 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త:** అక్రమంగా ఇద్దరు వ్యక్తులు దాదాపు ఐదు కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. కీసర మండలంలోని అంకిరెడ్డి పల్లె జంక్షన్ వద్ద జరిగిన సంఘటన వివరాలు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ మల్లయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డి పల్లె జంక్షన్‌వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేపట్టగా అటుగా పోలీసులకు తారస పడిన ఇద్దరు వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేయగా ఇరువురి బ్యాగుల్లో నుండి దాదాపు ఐదు కిలోల 382 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా ఒరిస్సా నుండి ఎండు గంజాయిని తక్కువ ధరకు తెచ్చి కీసర మండల పరిధిలోని కళాశాలల వద్ద విద్యార్థులకు గంజాయిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో సంగ్రామ్ ప్రధాన్ ( 25 ), ఉత్కల్ బెహరాలుగా పోలీసులు తెలిపారు. వీరివురు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారుగా పోలీసులు తెలిపారు. వీరివురు నుండి ఐదు కిలోల 382 గ్రాముల ఎండు గంజాయితో పాటు వీవో సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య పేర్కొన్నారు.


గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్న ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య తదితరులు.

# పారిశ్రామిక ప్రగతికి కెసిఆర్,కెటిఆర్‌ల విశేష కృషి

-కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
-పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు
-రాష్ట్రంలో పారిశ్రామికంగా మేడ్చల్ నియోజకవర్గం మొదటి స్థానం
-తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ విష్ణు ల్యాబ్స్‌లో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు
-పాల్గొన్న జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్



తుర్కపల్లిలోని విష్ణుల్యాబ్స్‌లో పారిశ్రామిక ప్రగతి దినోత్సవాన్ని జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిది) జూన్ 6, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి సిఎం కెసిఆర్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌లు పట్టుదలతో కృషి చేస్తున్నారని, పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలోనే మేడ్చల్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పారిశ్రామిక ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీలో గల విష్ణు ల్యాబ్స్(విమ్టాల్యాబ్స్) బయోటోక్‌లో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు మేడ్చల్ నియోజకవర్గ స్థాయిలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు నిర్వహించారు. తెలంగాణ రాక ముందు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పడిన పారిశ్రామిక ప్రగతిని పలువురు భారత్ బయోటెక్, బిఇ, పలు బయోటెక్, పలు పరిశ్రమల పారిశ్రామిక ప్రతినిధులు సాధించిన పురోభివృద్దిని వివరించారు. జిల్లా పరిధిలో పారిశ్రామికంగ రాణించి పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న దాసరి అరుణ, వినోదలు తమ అనుభవాలను తెలంగాణ వచ్చిన తరువాత పరిశ్రమల ఏర్పాటు సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ దూసుకెళ్తుందన్నారు. పారిశ్రామికంగ ఎంతో పురోభివృద్దిని సాధించామని అన్నారు. తొమ్మిది ఏళ్లలో పారిశ్రామికంగ ఎంతో మార్పు వచ్చిందని, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఉన్నట్లు, భారత్‌బయోటెక్ లాంటి అంతర్జాతీయ సంస్థలు మేడ్చల్ నియోజకవర్గంలో ఉండి ప్రపంచ స్థాయిలో గుర్తింపును పొందటం తన అదృష్టంగ భావిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక విధానాలతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో తెలంగాణ గమ్యస్థానంగ మారిందన్నారు. తెలంగాణ వచ్చాక పారిశ్రామిక రంగం ముందంజలో రాణిస్తూ కొత్త పరిశ్రమలు ఎన్నో రావటం జరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతితో ఉపాధి అవకాశాలు పెరిగినట్లు తెలిపారు. కరోనా సమయంలో భారత్ బయోటెక్ అంతర్జాతీయ సంస్థగా ఎదిగి సుమారు 150దేశాలకు వ్యాక్సిన్ అందిస్తూ ఎంతో పురోభివృద్దిని సాధించటం, ప్రపంచ దేశాలలో భారత్ బయోటెక్ వంటి సంస్థ 35శాతం వరకు వ్యాక్సిన్ అందించటం అభినందనీయమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ ప్రాంతంలో ఉన్న భారత్ బయోటెక్, బిఇ సంస్థలు కూడ కరోనా నియంత్రణకు వ్యాక్సిన్ అందించటం శుభపరిణామమని వారి సేవలను మంత్రి ప్రశంసించారు. ఎస్సీ,ఎస్టీ లబ్దిదారులకు అన్ని రకాలుగ ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ వారిని ఆర్థికంగ ఎదిగేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూత నందించిందని అన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో మంది వస్తున్నారని, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ విదేశాల్లో పర్యటించి తెలంగాణలో సుమారు 35వేల కోట్ల పెట్టుబడులు పెట్టటానికి, సుమారు 42వేల మంది వరకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు వచ్చేలా కృషి చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ప్రశంసించారు. టిఎస్ బిపాస్, టిఎస్ ఐ పాస్‌ల వద్ద ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు, జిల్లా పారిశ్రామిక రంగం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగ పలువురు పారిశ్రామిక వేత్తలను మంత్రి, కలెక్టర్, చైర్మన్‌లు సన్మానించి ఉత్సవాల మెమోంటోలను అందజేశారు. ఆ ప్రాంగణంలో వారు మొక్కలను నాటారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసిలు ఎం.అనితలాలయ్య, శైలజ, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జడ్పీకోఆప్షన్ జహీర్, పరిశ్రమల జోనల్ మేనేజర్ మాదవి, జిల్లా డిప్యూటీ డైరక్టర్ వెంకటేశ్వర్లు, ఎడి, పలువురు అధికారులు, మండల తహసీల్దార్ సత్యనారాయణ, జీనోమ్ వ్యాలీ పరిశ్రమల బయోటెక్‌ల పలువురు పారిశ్రామిక వేత్తలు, ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్, ఉపసర్పంచు యూసుప్‌బాబ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఆమనగల్లు, జూన్06, ప్రభాతవార్త:** ఢిల్లీలో మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ డిమాండ్ చేశారు. నెలల తరబడిగా న్యాయం కోసం మహిళా రెజ్లర్లు ఆందోళన చేపడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఆందోళనకారులను పట్టించుకోకపోవడంలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో మహిళా రెజ్లర్ల ఆందోళనలకు మద్దతుగా ఆమనగల్లు మండల కేంద్రంలో మంగళవారం జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలాలతో కలిసి నిరసన దీక్షను చేపట్టారు. బస్టాండ్ ఎదుట ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరసన దీక్షలకు పూనుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ నిరసన దీక్షను ప్రారంభించారు. పలు సంఘాలు శిబిరానికి మద్దతు తెలిపి బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ మాట్లాడుతూ దేశంలో మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం మహిళా రెజ్లర్లపై వస్తున్న లైంగిక వేధింపుల ఆరోపణలను ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. న్యాయం కావాలని దేశ రాజధానీలో నెలల తరబడి ఆంధోళన చేపడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోరు మెదపడంలేదని విమర్శించారు. లైగింక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్‌ను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీపై విచారణ చేపట్టి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

### దీక్షను భగ్నం చేసిన పోలీసులు

ఢిల్లీలో మహిళా రెజ్లర్ల ఆంధోళనలకు మద్దతుగా ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ప్రజా ప్రతినిధులు చేపట్టిన నిరసన దీక్షను స్థానిక పోలీసులు భగ్నం చేశారు. పట్టణ సమీపంలో బీజేపీ సంకల్ప సభ పురస్కరించుకుని బీజేపీ శ్రేణులు జాతీయ రహదారిపై పట్టణం నడిబొడ్డు నుండి భారీ ర్యాలీ ఏర్పాటుకు ప్రణాళికలు చేశారు. ఇదే క్రమంలో బస్టాండ్ ఎదుట బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు బీజేపీ ఎంపీకి వ్యతిరేకంగా నిరసన దీక్షను చేపట్టడంతో రెండు పార్టీల మధ్య బలప్రదర్శన, గొడవలు, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తుందని తలచి పోలీసులు నిరసన దీక్షను భగ్నం చేశారు.నిరసన దీక్ష ప్రారంభమైన దాదాపు రెండు గంటల తరువాత సిఐ జాల ఉపేందర్, స్థానిక ఎస్ఐ సుందరయ్య, పోలీసులు అక్కడి చేరుకుని దీక్షను విరమింపజేయాలని నిరసనకారులను కోరారు. అందుకు వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ధీక్ష శిబిరం వద్ద ఉద్రుక్తత వాతావరణం నెలకొన్నది. ఆంధోళన చేస్తున్న జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, జిల్లా నాయకురాలు ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సరితపంతునాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మవెంకటయ్య, సర్పంచ్ కదారి మల్లమ్మయాదయ్య, సుక్కమ్మ, కృష్ణవేణి, జయమ్మనర్సి రెడ్డి, నిర్మలతోపాటు దీక్షకు మద్దతుగా శిబిరం వద్ద ఉన్న బీఆర్ఎస్ నేతలు మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్, దోనాదుల కుమార్, సయ్యద్ ఖలీల్, చుక్క నీరంజన్‌గౌడ్, రమేష్‌నాయక్, మల్లేష్ నాయక్, వస్పుల రంజిత్, వంకేశ్వరం భీమయ్యలతోపాటు పలువురులను బలవంతంగా పోలీసు వాహనాలలోకి ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆంధోళనకారులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.


ఆమనగల్లులో ధర్నా చేపట్టిన జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, మద్దతు తెలిపుతున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 11న జరిగే గ్రూపు -1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని వికారాబాద్ పట్టణంలో 15 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.పరీక్ష ఉదయం 10 : 30 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించడం జరుగుతుందని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఉదయం 8 : 30 గంటల నుండి 10 : 15 వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని ఆయన తెలియజేశారు.పరీక్ష హాజరయ్యే అభ్యర్థులందరూ సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.పరీక్ష కేంద్రం కోడ్ నెంబర్ 432013 టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్‌జెసి శివారెడ్డి పేట అనే సెంటర్ శివారెడ్డిపేటలో కాకుండా అనంతగిరిపల్లి, బుగ్గ వద్ద గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో గలదని గమనించాలని ఆయన తెలియజేశారు.పరీక్షలకు సంబంధించి అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ లైన్ డెస్క్ నెం 7995061192ను ఏర్పాటు చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## చెరువుల పండుగకు అధికారుల సన్నాహక సమావేశం



లక్ష్మణ చెరువును పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**యాచారం, జూన్ 6 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన గ్రామ గ్రామాన నిర్వహించే చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలోని లక్ష్మణ చెరువును మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డిల ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఎంపిపి కొప్పు సుకన్య భాషా ఆధ్వర్యంలో చెరువుల పండుగ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

## విద్యార్థులు సర్కారు బడుల్లో చేరేలా చూడాలి : డిఇవో

**పాపన్నపేట, జూన్ 6, ప్రభాతవార్త:** గ్రామాల్లోని బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి కిషన్ సూచించారు. మంగళవారం యూసుఫ్‌పేట, పాపన్నపేట ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డిఈఓ పాల్గొని పాఠశాలల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ కిషన్ మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవంగల ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగుతుందన్నారు. అంతేగాక విద్యార్థులకు డ్రస్సులు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.

**పాఠ్యపుస్తకాల పంపిణీ...**

పాపన్నపేటలోని మండల వనరుల కేంద్రం(ఎంఆర్‌సి)లో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి సుదర్శన్‌మూర్తి, ఎంపిడిఓ జగదీశ్వర్‌చారి, ఎంఇవో నీలకంఠం, నోడల్ అధికారి అంజాగౌడ్, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, హరిసింగ్, సునంద, రాజశేఖర్, ఫసియోద్దీన్, సంగీత, ఉపాధ్యాయులు నర్సింలు, పద్మ, బాల మల్లేష్, రాజు, నరేందర్, జయవర్ధన్, వినోద్, శ్రీనివాస్ స్వామి, శశికుమార్, చంద్రమోహన్, రవీందర్, సిఆర్‌పిలు మహేశ్వరి, సత్యనారాయణరెడ్డి, దేవయ్య పాల్గొన్నారు.

## ముగిసిన మార్షల్ ఆర్ట్స్ సమ్మర్ క్యాంప్

**సంగారెడ్డి, జూన్ 6, ప్రభాతవార్త:** ఆత్మరక్షణకు ప్రతి ఒక చిన్నారి కరాటే, కిక్ బాక్సింగ్ నేర్చుకోవాలని బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్‌సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు అన్నారు. సంగారెడ్డిలో స్పోర్ట్స్ అండ్ కిక్ బాక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులిమామిడి రాజు ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్క చిన్నారి కరాటే, కిక్ బాక్సింగ్ నేర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కరాటే అకాడమీకి పిఎంఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేరుకున్న పులిమామిడి రాజును అకాడెర్మన్ పోచయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఖాజాఖాన్

**కంది, జూన్ 6, ప్రభాతవార్త:** సంగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కంది గ్రామానికి చెందిన ఖాజాఖాన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఖాజా ఖాన్‌ను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి క్షేమానికి, లాభానికి పాటుపాడలని ఖాజాఖాన్‌కు చింత ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ, ఆత్మకమిటీ చైర్మన్ క్రిష్ణగౌడ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొని ఖాజాఖాన్‌ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కెవికెలో రైతులతో ప్రిన్సిపల్ సైంటిస్ట్ సమావేశం

**జహీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్), కృషి విజ్ఞాన కేంద్రం(కెవికె) ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(ఎన్ఏఏఆర్ఎం) రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్‌నాయక్ సీనియర్ టెక్నికల్ అధికారి లక్ష్మణ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు శ్రీధర్, శేఖర్ కెవికెలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో మహిళా రైతులతో ప్రత్యేకంగా సమావేశమై వారు లేవనెత్తిన పలు ప్రశ్నలకు నివృత్తిచేశారు. రానున్న రోజుల్లో కేవికేతో కలిసి ఎన్ఏఆర్ఎం సంస్థ నిధులతో వ్యవసాయంలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడతామని సైంటిస్ట్ డాక్టర్ రమేష్‌నాయక్ వివరించారు. కార్యక్రమంలో అల్గోల్ సర్పంచ్ జ్యోతిమోహన్, కెవికె బృందం, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వెలుగు శిబిరాలు

### -21859 మందికి పరీక్షలు-2326 మందికి కండ్లజోళ్లు

**న్యాల్‌కల్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటివెలుగు శిబిరాలు మిర్జాపూర్(బి)లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారంతో ముగిసాయి. మిర్జాపూర్(బి) పిహెచ్‌సి పరిధిలోని 6 సబ్ సెంటర్‌ల్లోని 17 గ్రామాల్లో వైద్య అధికారులు శిబిరాలు నిర్వహించగా శిబిరాలకు చేరుకున్న 21,859 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు నృపెన్‌చక్రవర్తి, డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 1379 మందికి రీడింగ్ అద్దాలు, 947 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలను అందచేసినట్లు వివరంచారు. కంటి వెలుగు శిబిరాలు విజయవంతం అయ్యేలా సహకరించిన ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు, అధికారులకు, యువతకు ఆస్పత్రి వర్గాలు కృతజ్ఞతలు తెలిపారు. కంటి వెలుగు శిబిరాలను విజయవంతంముగించినందుకు మంగళవారం వైద్యులు, సిబ్బంది మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు నృపెన్ చక్రవర్తి, డాక్టర్ శ్రీదేవి, పిహెచ్ఎన్ శామల, శ్రీకన్య, విజయకుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరంతరం ఆనందాన్ని అందించడమే లక్ష్యం

శామిర్‌పేట జూన్6,ప్రభాతవార్త : కస్టమర్ ఆనందాన్ని నిరంతరంగా పంచే లక్ష్యంతో మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ దేశంలో 4500ల టచ్ పాయింట్స్ చేరడానికి తమ సర్వీస్ నెట్‌వర్క్‌ను మరింత విస్తృతం చేసింది.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ హిసాషీ టకియుచి మాట్లాడుతూ.... ఈ గొప్ప విజయాన్ని సాధించినందుకు మా డీలర్ భాగస్వాములు మరియు మారుతి సుజుకిలో సహోద్యోగులను అభినందిస్తున్నాను,2.271 పట్టణాలలో 4,500కి పైగా సర్వీస్ టచ్ పాయింట్స్ కస్టమర్ ఆనందాన్ని పెంచాలని మా సంకల్పాన్ని ప్రదర్శిస్తోంది.నిరంతరంగా వేగవంతమైన సరసమైన మరియు ఉన్నతమైన నాణ్యత గల సర్వీస్ అందిస్తున్నట్లు వెల్లడించారు.

## క్షతగాత్రులను పరామర్శించిన జడ్పీటిసి

**న్యాల్‌కల్, జూన్ 6, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చర్చి పాస్టర్, పాస్టర్ కుమార్తెలను జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ పరామర్శించారు. న్యాల్‌కల్‌లోని మెథడిస్ట్ చర్చిలో పాస్టర్‌గా మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామానికి చెందిన స్వామిదాసు పాస్టర్‌గా సేవలందిస్తున్నారు. స్వామిదాసు కుమార్తెతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తరుణంలో రోడ్డు ప్రమాదానికి గురై కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నారు. కిమ్స్ ఆసుపత్రిలో పాస్టర్ స్వామిదాసు తన కుమార్తెతో కిలిసి చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుక్ను జడ్పీటిసి ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి, జూన్ 6, ప్రభాతవార్త : భారత్ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ శాసన మండలి సభ్యులు(ఎమ్మెల్సీ) కల్వకుంట్ల కవితను మంగళవారం హైదారాబాద్‌లోని అమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి త్వరలోనే స్వామి వారి దర్శనానికి వస్తానని కవిత తెలిపినట్లు అయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని సూచించినట్లు అయన వివరించారు.

# ఇంటర్,టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చర్యలు

## -జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్,టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, డిఐఒ కిషన్, డిఇఓ విజయకుమారి, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 6, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్, పదవతరగతి పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు 2023 కు సంబంధించి పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని రకాల అవసమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్,టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇంటర్,టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వాహణకు అధికారులు సమన్వయంతో ఉంటూ తమ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ఇంటర్ పరీక్షలకు 86పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 34,705మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 13,440మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. ఈ నెల 12వ తేదీ నుంచి 20వరకు పరీక్షలు జరుగుతాయని, ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5.30వరకు జరుగనున్నట్లు తెలిపారు. అదే విధంగ ఈ నెల 14నుంచి 22వ తేదీ వరకు పదవతరగతి పరీక్షలు జరుగనున్నట్లు, వీటి కోసం 21పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ పరీక్షలకు 4,443మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు సమకూర్చాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లింగ్యానాయక్, ఇంటర్ అధికారి కిషన్, డిఇఓ విజయకుమారి, మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పలు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### -మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి
### -జిల్లాలో పరీక్షా కేంద్రాలు 101,పరీక్షలు రాయనున్న 49,660మంది అభ్యర్థులు
### -11న ప్రిలిమినరీ పరీక్షలు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వాహణకు సంబంధిత అధికారులు పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరీక్షల ఏర్పాట్లపై పరీక్షల ఛీఫ్ సూపరింటెంట్‌లతో, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంను ఆయన డిఆర్ఓ లింగ్యానాయక్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జూన్ 11న జిల్లా వ్యాప్తంగ గ్రూపు1 పరీక్షలు జరుగుతున్నట్లు వీటి కోసం జిల్లాలో 101పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ ప్రిలిమినరీ పరీక్షలు 49,660మంది అభ్యర్థులు పరీక్షలు రాయనుననట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు ఏర్పాటు ఉండాలని, వాటిని సరి చేసి చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లకు అనుమతి లేదని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లింగ్యానాయక్‌తో పాటు కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ కృష్ణ, మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంపి, ఎమ్మెల్యేలను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు

## -కౌన్సిలర్ మేకల వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**శంషాబాద్ జూన్6,ప్రభాతవార్త :**

ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ముందు ప్రజల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజల మధ్యన ఉండే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఎంపి రంజిత్ రెడ్డిలను విమర్శించడం తగదని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ సిద్ధాంతి వార్డు అధ్యక్షుడు మెరుగు రమేష్ అన్నారు.మంగళవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... సిద్ధాంతి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై ఎమ్మెల్యే ,ఎంపిలను విమర్శించడాని తీవ్రంగా ఖండించారు.ప్రజల అవసరాన్ని తీర్చడం కోసం సిద్ధాంతి వద్ద మీని ఫ్లైఓవర్ మంజూరు చేయించి నిర్మాణం చేయిస్తుంది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు.బ్రిడ్జి నిర్మాణానికి ఇద్దరు నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని కొన్ని అనివార్య కారణాల వల్ల ఆలస్యం అవుతున్నదని తెలిపారు.60 ఏళ్ల నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు శంషాబాద్ సమస్యలు ఎప్పుడు గుర్తుకు రాలేదని ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఖద్దర్ బట్టలు ఇస్త్రీ చేసుకొని వచ్చి మేమున్నామంటూ పోజులు కొడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను పాఠశాలను నడుపుతున్న భవనానికి నాలుగు సంవత్సరాలుగా అద్దే చెల్లించలేని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇక్కడకి వచ్చి నీతి సూత్రాలు వల్లిస్తే ప్రజలు నమ్మరని అన్నారు.సిద్ధాంతి వద్ద రోడ్డు విస్తరణ కాకపోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాలు కారణమని వారు చేసిన పొరపాట్ల వల్లనే రోడ్డు విస్తరణ జరగలేదనేది స్థానిక ప్రజలందరికీ తెలుసునని వెంకటేష్ ముదిరాజ్,రమేష్ ముదిరాజ్ వివరించారు.పనిచేసే నాయకులను విమర్శించడం తగదని హితువు చెప్పారు.రాజకీయ లబ్ధి కోసం సమస్యలు సృష్టించడం సమస్యను పెద్దగా చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు,సిద్దులు,మణి బాబు, ఉటుపల్లి ప్రవీణ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తూ ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు పరిశ్రమలను మంగళవారం ప్రజాప్రతినిధులు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవం నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సర్దార్‌పాపన్న చౌరస్తాలోని డానో, కొండాపూర్‌లోని కూలర్, మండల కంపెనీలలో ప్రజాప్రతినిధులు, అధికారులు పారిశ్రామిక ప్రగతి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు హాజరై పరిశ్రమల ప్రోత్సాహనికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. ఈసందర్భంగా కంపెనీల చైర్మన్, ఎండి, ఈడీలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణాలో గడిచిన 9 ఏళ్లలో పారిశ్రామిక ప్రగతి శరవేగ ఒగా జరిగిందని వేలాది మందికి కంపెనీలలో ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. టిఎస్-పాస్, టి-ఐడియా, టి-ప్రైడ్, టిఐహెచ్‌సిఎల్ సంస్థల ఏర్పాటుతో తెలంగాణలో ఐటీ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు విస్తృతమయ్యాయని తెలిపారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీ.రామారావు చొరవతో రెండు రంగాల్లో విశేషమైన పారిశ్రామిక అభివృద్ధి జరిగిందన్నారు. టివర్క్, బిహబ్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయ్యని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, బేతాల నర్సింగ్‌రావు, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేష్, రాజేష్, వార్డు అధికారి కందుల శివకుమార్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు సిరాజుద్దీన్, కేశవపట్నం అంజనేయులు, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, సార శ్రీనివాస్‌గౌడ్, పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ కొండాపూర్‌లోని కూలర్ కంపెనీలో జరిగిన కార్యక్రమంలో నిర్వహకులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి

## రాయపోల్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**రాయపోల్, జూన్ 6 ప్రభాతవార్త:**

మండలంలో మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు పర్యటించారు.మండల పరిధిలోని కొత్తపల్లిలో ఇటీవల మృతి చెందిన ఎర్రొల్ల లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. అదేవిధంగా అంకిరెడ్డిపల్లిలో ఇటీవల మృతి చెందిన పల్పుపూరి మల్లారెడ్డి కుటుంబాన్ని ఆయన పరామర్శిం చారు. ఆనంతరం అంకిరెడ్డిపల్లి నుండి రాంసాగర్ వరకు ఎస్‌డిఎఫ్ నిధులతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట అంకిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకటనర్సింహారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మాదా సు వెంకట్‌గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, దయాకర్‌రెడ్డి, కొంగరి స్వామి, రాజిరెడ్డి, గొల్ల రాజు సతీష్, సుఖేందర్‌రెడ్డి, రాజు, నరేష్‌గౌడ్, సాయి, స్వామి ఉన్నారు

## ఎస్ఎఫ్‌డీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 6 ప్రభాతవార్త:**

ఎస్ఎఫ్‌డీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం మెదక్ పట్టణంలోని ఐటీఐ కళాశాలలో ప్లాస్టిక్‌పై అవగాహన సమా వేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఎస్ఎఫ్‌డీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్‌డి ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం అనే థీమ్‌తో ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించిందన్నారు. ఎస్ఎఫ్‌డీ జాతీయ శాఖ వారంరోజులపాటు పలు రకాల కార్యక్రమాలు, ర్యాలీలు, సెమినార్‌లు, ఎకో బ్రిక్స్ అవగాహన, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే సమావేశంలో విద్యార్థులతో చర్చించడం జరిగింది. అందులో విద్యార్థులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం విషయంలో సరైనటువంటి నిబంధనలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. యువత ఈ విషయంపై అవగాహన పొంది సమాజంలోని వ్యక్తులందరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ ఉదయ్ చారి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్, మనోజ్ కుమార్, దినేష్, హరీష్, శిల్ప, రూప తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

### -20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

**శామీర్‌పేట, జూన్ 6, ప్రభాతవార్త**

వెనకబడిన తరగతులకు చెందిన కులవృత్తుల,చేతి వృత్తిల వారికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అర్హులైన వారు ఈ నెల 20వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని శామీర్‌పేట మండల ఎంపిడిఓ జి.వాణి పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఒబిఎంఎంఎస్‌లో వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందటానికి కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. వయస్సు 18నుంచి 55ఏళ్ల మధ్య వయస్సు వారు అర్హులని అన్నారు. సంవత్సర ఆదాయం లక్షా యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. బిసిలు కులవృత్తుల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా చెరువుల పండుగ : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 6, ప్రభాతవార్త**

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ జిల్లాలో బుధవారం సాగు నీటి దినోత్సవం-చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అందరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ అన్ని చెరువుల వద్ద సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని 7న బుధవారం చెరువుల వద్ద పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగ సాగునీటి దినోత్సవంను పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డి కీసర మండలంలోని చీర్యాల గ్రామంలోని ఎంఎల్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. తెలంగాణ రాక ముందు, తెలంగాణ వచ్చిన తరువాత జరిగిన చెరువుల అభివృద్ధి సాధించిన ప్రగతి గురించి వివరించటం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగ చెరువుల పండుగను ఘనంగ జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.



రాయరావు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

## ఊరూర చెరువుల పండగకు ఏర్పాట్ల పరిశీలిన

**నర్సాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న ఊరూర చెరువుల పండగను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో వివిద ప్రభుత్వశాఖల అధికారులు రాయరావు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్యసహాకార శాఖ అధికారుల ద్వారా గజ ఈతగాళ్లను, పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని, స్టేజీ ఏర్పాట్లు, బతుకమ్మ ఆట స్థలం, కట్ట మైసమ్మ, గంగదేవికి పూజ స్థలాలను వారు పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్ ఏఈలు రాజ్‌కుమార్, మణిభూషణ్, కిష్టయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్ సరితాఆంజనేయులు, ఇస్రత్ సిద్ధిఖి, మత్యసహాకార సంఘం అధ్యక్షుడు నాగభూషణం, వివిధ శాఖల అధికారులు , పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జహీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డు రాజన్నపేటకు చెందిన అశోక్‌కు మంళవారం బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు.అశోక్ అనారోగ్యంతో అవస్థలు పడుతుండటంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డురావడంతో విషయం తెలుసుకున్న నామ రవికిరణ్ సిఎం సహాయానిధి నుంచి రూ. 60 వేలు మంజూరు చేయించి మంగళవారం బాధిత కుటుంబానికి అందచేశారు. చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నాయకులు నామరవికిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, 14వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు నరేష్‌రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు

**ఝరాసంగం, జూన్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో విత్తనాల స్టాక్ వివరాలను, విత్తనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు. రైతులు విత్తనాలు, మందులు, ఎరువులు కొనుగోలు చేస్తే విధిగా రైతు సంతాకాలు తీసుకోవాలని, బిల్లు రశీదులు విధిగా అందించాలని విత్తన చట్టం పేర్కొంటోందని, అందుకు దుకాణ నిర్వాహకులు చట్టాన్ని అమలు చేసేలా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. అధిక ధరలకు వత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణంలోని స్టాక్ బోర్డులో విత్తన నిల్వల వివరాలను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ బృంధం సహాయ వ్యవసాయ సంచాలకులు పుష్ప, ఎస్ఐ అంబాజీ, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**డప్పూర్‌లో...**



డప్పూర్‌లో ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏఓ లావణ్య

**న్యాల్‌కల్, జూన్ 6, ప్రభాతవార్త:** రైతులకు కల్తీ లేని నాణ్యమైన విత్తనాలను, పురుగుల మందులు, ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య సూచించారు. మంగళవారం మండలంలోని డప్పూర్‌గ్రామంలో శ్రీసాయి బాబా ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. దుకాణంలో ఎరువులు, మందులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల నుంచి సంతకాలు తీసుకోవాలని, రశీదునుఅందించాలని సూచించారు. విత్తన చట్టాన్ని దుకాణం నిర్వాహకులు విధిగా పాటించాలని, చట్టంకు వ్యతిరేకంగా దుకాణం నిర్వహిస్తే దుకాణం లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఏమో లావణ్య మండంలోని దుకాణం నిర్వాహకులకు హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో విగ్రహాల మహోత్సవాలు జరగాలి

### - బిఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్



మాట్లాడుతున్న నీలం మధుముదిరాజ్

**పటాన్‌చెరువు, జూన్ 6, ప్రభాతవార్త:** జిన్నారం మండలం పెద్దమ్మగూడెం గ్రామంలో గాలిపోచమ్మ, ఉరడమ్మ, లింగమయ్య, నవగ్రహాలు, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి రూ.15 లక్షలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ విరాళం అందించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి నీలం మధుముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో భక్తీభావం పెరగడంతో అందరూ మంచి మార్గాన నడిచే ఆస్కారం ఉందని దీంతో ఒక మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి ఎంటువంటి సహకారం కావాలన్నా అందిస్తానని మీ వెంటే నేను ఉంటానని మీలో ఒక్కడిగా కష్టసుఖాలు పాలుపంచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, శ్రీనివాస్, బిక్షపతి, మల్లేష్, శ్రీను, రాములు, మల్లేష్, గలయ్య, యాదయ్య, నాగరాజు, హనుమంత్, సాయి, నవీన్, మహేష్, ఇల్లేశ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

**జహీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మద్య మత్తులో ఉండి పురుగుల మందు సేవించి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన హోతి(బి) గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ పరమేశ్వర్ కథనం ప్రకారం హోతి(బి) గ్రామానికి చెందిన పొట్టిపల్లి మచ్చేందర్ (35) మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగల మందును సేవించి ఆత్మహత్య యత్నం చేశాడన్నారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ సోమవారం రాత్రికి తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి తండ్రి రాజప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేశ్వర్ వివరించారు.

## అభివృద్ధే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అడుగులు

**-సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో జడ్పివైస్ చైర్మన్**



**నందిగామ జూన్6,ప్రభాతవార్త :**
గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుగొమ్మలని,తెలంగాణ ప్రభుత్వంలో అన్ని రంగాల,అభివృద్దే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.మంగళవారం నందిగామ గ్రామ పంచాయతీలోని 6వ వార్డులో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి సిమెంట్ రోడ్డు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహాయ సహకారాలతో నందిగామ సర్వతో మూఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఇరుకు కాలనీలతో వచ్చిపోయే వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందరికి సౌకర్యవంతంగా రోడ్డు నిర్మించడానికి కాలనీ ప్రజలు సహకారమందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, ఎంపిటిసి కొమ్ముకృష్ణ,వార్డుమెంబర్లు బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ యాదవ్, కృష్ణ,నాయకులు నేరెళ్ల బాల్ రెడ్డి,చెన్నగళ్ల నర్సింహ్మా,చించోటి కృష్ణాగౌడ్,టైలర్ కృష్ణ,చెన్నగళ్ల నర్సింహ్మా,నరేష్,దార సురేష్,ఎర్రగారి స్వామి,సురేందర్ రెడ్డి,ఇసాక్,శివ్వగల్ల సత్తిపండు,శివ్వగల్ల రమేష్,కోర్న నర్సింహ్మా,జాంగారి రాములు,తుప్పుడు కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు నర్సింహులు

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 6,(ప్రభాతవార్త):**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ పాఠశాల ఉపాధ్యాయుడు నర్సింహులు అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో మండలంలోని ఎల్కగూడ, పద్మారం, ఇంద్రానగర్ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ప్రైవేటు మోజులో పడకుండ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కోసం అనేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అక్రమ్, శేఖర్, కొండి యాదయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలను కాపాడేందుకు సర్పంచ్‌లు సహకరించాలి

**-సైబరాబాద్ ఏసిపి రమణగౌడ్**



**శంకర్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తమకు సహకరించాలని సైబరాబాద్ ఏసిపి రమణగౌడ్ కోరారు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలాలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయా గ్రామాల సర్పంచ్‌లతో సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు ఏసిపి మాట్లాడుతూ చట్టానికి లోబడి అందరు నడుచుకోవాలని అన్నారు. గ్రామాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సిసి కెమెరాల వల్ల నేరస్తులు చాలా సులభంగా దొరుకుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణ, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్‌చ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలి

**- చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్**



**శంకర్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు పాటుపడాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాను వెంకటరామిరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, నాయకులు పాల్గొన్నారు.

# ట్రక్కు, కారు ఢీ

## -ఒకరి మృతి

**మొయినాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:**
ట్రక్కు, కారు ఢీకొన్న ఘటనలో కారులో ఉన్న ఐదుగురిలో ఒకరు మృతి చెందగా మిగిలిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవవారం ఉదయం 6.30 గంటల సమయంలో జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ నుంచి పరిగి వెళుతున్న ట్రక్కును చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళుత్ను హోండా సిటీ కారు రాంగ్ రూట్లో వెళ్లి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో కారులో ఉన్న ఐదుగురిలో హైదరాబాద్ మీరాలం మండికి చెందదిన మహ్మద్ ఉబేద్ (24) అక్కడికక్కడే చనిపోగా, మిగిలిన నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ప్రీమియర్ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో మహ్మద్ ఖాజా, ఇస్మాయిల్, మహ్మద్ ఇబ్రహీం,మహ్మద్ నహీం ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :**
పరిశ్రమల్లో స్థానికులకు ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి పారిశ్రామిక వాడలో ప్రగతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఆయా కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అతిపెద్ద పారిశ్రామిక హబ్‌గా చందన్‌వెల్లి రూపాంతరం చెందుతుందన్నారు. గత 5సంవత్సరాల క్రితం చందన్‌వెల్లిలో ఎలాంటి కంపెనీలు లేవని, ప్రస్తుతం రాష్ట్రంలోనే అతి పెద్ద కంపెనీలు చంద న్‌వెల్లిలో ఏర్పాటు అవుతున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు రాబోతు న్నాయని స్పష్టం చేశారు. సీతారాంపూర్‌లో కూడా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా మారబోతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో పారిశ్రామికరంగం పరుగులు పెడుతుందని, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ టీఎస్ ఐపాస్‌ను అందుబాటులోకి తేవడంతో అనుమతుల ప్రక్రియ సులభతరమైందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుతో లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. శంషాబాద్ నుండి నాగర్‌గూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ఏడీ జనార్దన్, ఆర్డీవో వేణు మాధవ్‌రావు, తహసీల్దార్ సైదులుగౌడ్, ఎంపీడీవో అనురాధ, సర్పంచులు కొలను ప్రభాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, మల్లేష్, ఎంపీటీసీ జముకమ్మ తదితరులు ఉన్నారు.

# కొడంగల్‌లో రసవత్తరంగా మారుతున్న రాజకీయాలు

**-జనంలోకి దూసుకెళ్తున్న పట్నం**
**-అసంతృప్తిలో గురునాథ్‌రెడ్డి**
**-అదునుకోసం వేచిచూస్తున్న ఎనుముల బ్రదర్స్**
**-రాజకీయ చదరంగంలో అంతిమ విజయం ఎవరిదో..?**

**కొడంగల్,జూన్ 6ప్రభాతవార్త**
సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొడంగల్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లోనే కొడంగల్‌కు ఓ ప్రత్యేకత ఉంది.అందులోను బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలతో తనదైన ముద్రను వేసుకున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ పేరు మారుమ్రోగుతుంది. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహంలో రేవంత్‌రెడ్డి ఓటమి పాలుకావడం అదే సమయంలో పట్నం నరేందర్‌రెడ్డి విజయం సాధించడం సంచలనం రేపింది.అయితే అప్పట్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కాదని పట్నం నరేందర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి ఇస్తామని బీఆర్ఎస్ అధిష్టానం హామీ ఇవ్వడంతో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి నరేందర్‌రెడ్డి విజయానికి ఎంతో కృషి చేశారు.ఎన్నికల అనంతరం అధిష్టానం ఏదైనా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇస్తారని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూసినా కనీసం ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబి చెర్మేన్ పదవి ఇస్తారని ఆశించినా నిరాశే ఎదురైంది. గతకొంత కాలంగా బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మౌనం వహిస్తుండడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.ఇటీవలే నిర్వహించిన పార్టీ కార్యక్రమాలకు ఒకటి రెండు సార్లు తప్ప చాలా కార్యక్రమాలకు గురునాథ్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు దూరంగా ఉండడం నియోజకవర్గ ప్రజలకు అంతుచిక్కడం లేదు.అదే సమయంలో ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా ముల్లును ముల్లుతోనే తీయాలనే కోణంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై అసంతృప్తిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కలుసుకోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓ పక్క మంచి ఊపుమీదున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తరుచు నియోజకవర్గంలో పర్యటించడం,ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజలకు దగ్గరవుతుండడంతో పాటు ఈ సారి కూడ తనదే విజయం ఖాయమనే ధీమాలో ఉన్నారు.కాగా పట్నం దూకుడుకు కళ్ళెం వేసేందుకు కాంగ్రేస్ నాయకులు తమ మెదడుకు పదును పెడుతున్నారు.ఇటీవలే మద్దూర్,కోస్గి మండలాల్లో పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఎనుముల బ్రదర్స్ చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం.వీటితో పాటు బీఆర్ఎస్‌లో అసంతృప్తిలో ఉన్న నాయకులను తమవైపు తిప్పుకొని ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా పట్నం నరేందర్‌రెడ్డిని ఓడించి ప్రతికారం తీర్చుకోవాలని కాంగ్రేస్ నాయకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా కొడంగల్ రాజకీయ చదరంగంలో అంతిమ విజయం ఎవరిదో తెలియాలంటే మరికొన్ని నెలల పాటు వేచి చూడాల్సిందే.

## విద్యతోనే సమాజం అభివృద్ధి సాధ్యం



విద్యార్థులకు కథల పుస్తకాలను అందిస్తున్న ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు

**కొడంగల్,జూన్ 6ప్రభాతవార్త :**
విద్యతోనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని ఇందుకుగాను విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే మొదటగా విద్య అయుధం అని ప్రతి ఒక్కరు అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అప్పయిపల్లిలో 12 మంది విద్యార్థులతో పాటు ఆశమ్మకుంట తండాలో 5 మంది విద్యార్థులు తెలంగాణా గురుకుల పాఠశాల ప్రవేశపరీక్షల్లో సీట్లు పొందిన వారికి కథల పుస్తకాలు,జీవిత చరిత్ర పుస్తకాలు,పెన్నులు అందిస్తు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజం అభివృద్ది చెందాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని,ఇందుకుగాను ప్రతి విద్యార్థి విద్యాబివృద్ధిలో రాణించాలన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాద్యాయులు విష్ణుకుమార్,తెలంగాణా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన గణితశాస్త్ర ఉపాద్యాయుడు వీరేశం,పృథ్వీసింగ్,నాగప్ప,వెంకటయ్య,మహిళ ఉపాద్యాయులు,గ్రామసర్పంచ్ గీతాశివకుమార్‌ఠాకూర్,పంచాయతీ కార్యదర్శి లావణ్య,ఉద్యమకారుడు యంగ్‌లీడర్ బాలరాజుగౌడ్,ఎంపీటీసీ రాములునాయక్,పాఠశాల ఎస్ఎంసీ చెర్మేన్ దుబ్బ హన్మంతు,వార్డు సభ్యులు చిన్న బసప్పలను మెమెంటోలు,శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో గ్రామస్థులు మోహన్‌సింగ్,వెంకటయ్యలతో పాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయానికి విరాళం



అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళం అందజేస్తున్న రాములు గౌడ్

**శంకర్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి మండల బిజెపి అధ్యక్షుడు బసగాళ్ల రాములుగౌడ్ రూ.70,101 మొత్తాన్ని మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడా లేని విధంగా అయ్యప్పస్వామి ఆలయాన్ని భక్తులే నిర్మించారని అన్నారు. శంకర్ పల్లి పట్టణానికి ఒక శోభల ఈ దేవాలయం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సభ్యుడు దండు మోహన్, ప్రవీణ్‌కుమార్, గుండా శేఖర్, బిర్లా సురేష్, మణిగార్డెన్స్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు

**-బిజెపి చెవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి**



చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి చెవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి

**చేవెళ్ల, జూన్ 6, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న చేశారని, ఎంత అభివృద్ధి చేశారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని బిజెపి చెవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిజెపి చెవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో ప్రజాదనంను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వం విద్యుత్‌వారోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎం సాధించారో ప్రజలకు వివరించాలన్నారు.ప్రజా సమస్యలను పక్కకు పెట్టి స్వంత డబ్బాకు కొట్టుకుంటుందన్నారు. అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. విద్యుత్ ఉద్యోగులను తొలగించిన సంఘటన ప్రభుత్వం మరిచిపోయిందన్నారు.ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అభివృద్ధిని పక్కకుపెట్టి సంబురాలు చేయడం వారిచేత కాని తనంకునిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి చంద్రశేఖర్‌రెడ్డి,ఎ.జగదీశ్వర్‌రెడ్డి,చేగూరి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## నీటి సంపుల పునరుద్ధరణకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి

**యాచారం, జూన్ 6 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ శివారులో మూగజీవాల తాగు నీటి అవసరాల కోసం నిర్మించినటువంటి నీటి సంపులు నిరుపయోగంగా మారిన నేపథ్యంలో వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యంజాల చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఎంపీడీవో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మండల అభివృద్ధి అధికారి మూగజీవాల తాగు నీటి సమస్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కార ం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమా ర్మార్పీఎస్ అధికార ప్రతినిధి కొంగరి శివకుమార్, మూలి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ సభకు తరలిన నాయకులు



సీఎం కెసిఆర్ సభకు బయలుదేరుతున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, నాయకులు

**కడ్తాల్,జూన్ 06 ప్రభాతవార్త :**
కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్‌కర్నూల్‌లో జరుగుతున్న సీఎం కెసిఆర్ సభకు కడ్తాల్ మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూర్ లక్ష్మి నరసింహారెడ్డి, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, ఎంపిటిసి సభ్యులు లచ్చిరాం నాయక్, సాయిలు, బండి చంద్రమౌళి, ఈర్లపల్లి లక్ష్మయ్య, కె. మహేష్ యాదవ్, హెచ్ ఆర్ మహేష్, లోకేష్, యాదయ్య, ఈర్షద్, ప్రవీణ్‌కుమార్, బెల్లి వెంకటయ్య, జంగయ్య, రాజు, జగన్ నాయక్, కృష్ణకొప్పు, లింగంపల్లి రాజు, కాలేశ్రీను, కె. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలి

**-టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్**



బహుమతులు అందజేస్తున్న టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ సర్పంచ్ తులసిరామ్ నాయక్

**కడ్తాల్,జూన్ 06 ప్రభాతవార్త :**
స్నేహపూర్వకంగా సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధారుఢ్యన్ని పెంపొందిస్తాయని టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గెలుపు ఓటములు సమాజం అన్ని గ్రామాల్లో స్నేహపూర్వక రాజకీయ పార్టీలకు అతీతంగా పోటీలు జరగాలని ఎవరు గెలిచినా అందరు కలసి విజయ సంబురం చేసుకోవాలని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గత నెల రోజులుగా నడుస్తున్న ఆటలు నేడు ముగిశాయి. గెలుపొందిన జట్లకు, ఆటగాళ్లకు నాయకులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

**మైసిగండిలో ముగిసిన సీనియర్ ఎంపిఎల్ క్రికెట్ పోటీలు**

**విజేతలకు ప్రైజ్‌మనీ అందజేత**

విన్నర్ ఎ స్టార్ అరుణ్‌నాయక్ టీంకు మొదటి బహుమతి రూ. 30 వేల ప్రైజ్‌మనీ రామావత్ భాస్కర్ నాయక్ సమకూర్చి అందజేశారు. రన్నర్ రక్షిత్ కమాండర్స్ రవి టీంకు రెండవ బహుమతి రూ. 21 వేలు, ప్రైజ్ మనీ సర్పంచ్ తులసిరామ్‌నాయక్ సమకూర్చి అందజేశారు. రూ. 20వేలు క్రికెట్ కిట్‌కోసం అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ తులసిరామ్‌నాయక్, జవహర్‌లాల్ నాయక్, భాస్కర్‌నాయక్,హీరాసింగ్‌నాయక్,స్టాలిన్ కిషన్‌నాయక్,అరుణ్ నాయక్, లచ్చరవి,తులసిరామ్,రవి,దాస్లా,మురళి,చందు,రాజు, విక్రమ్, చందన్, గన్, సీతారాం, అనిల్, రాజశేఖర్, సుధీర్, వినోద్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :**
లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ ప్రజలకు సూచించారు. మంగళవారం షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 1వ తేది నుంచి 10వ తేది వరకు షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన రోడ్డు ప్రమాదాలు, చిన్న చిన్న తగాదా కేసులు రాజీపడుటకు వీలయ్యే కేసులను చేవెళ్ల కోర్టు యందు మెగాలోక్‌అధాలత్‌లో ఇరువర్గాల వాళ్లు పాల్గొని కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## ప్రతి ధాన్యం గింజ కొంటాం

-డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

-రైతులు ఆందోళన చెందవద్దు



**చౌడాపూర్ జూన్6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చౌడాపూర్,కల్మన్ కాల్వ,మరికల్ గ్రామాలలో మంగళవారం ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.మండల పరిధిలో సొసైటి ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యల దిశగా కృషి చేస్తానని రైతులకు భరోసాని ఇచ్చారు.వాహనాల కొరత,వరి బస్తాల నిల్వకు స్థలం లేకపోవడంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే రైతు పండించిన ధాన్యం బస్తాలు ఉంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా సానుకూలంగా స్పందించిన మనోహర్ రెడ్డి అధికారులతో మాట్లాడారు..తిరుమలాపూర్‌లోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో దాదాపు 2300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన గోదాంలో ఉచితంగా నిల్వ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నం పెట్టే రైతన్నలకు అండగా నేనుంటానని డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి రైతులకు భరోసానింపారు.ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ నాగరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఏఈవోలు విశ్వనాథ్,భావన,సొసైటి సిబ్బంది,నాయకులు శివకుమార్,నర్సింలు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర్ నిర్మాణానికి విరాళం



**ధారుర్ జూన్6,ప్రభాతవార్త :** ధారుర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో హనుమాన్ మందిర్ నిర్మాణానికి జడ్పిటిసి కొస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ కొస్నం విశాల వెంకట్రాం రెడ్డి 5లక్షల రూపాయల విరాళం అందించారు.ఈ సందర్భంగా హనుమాన్ మందిర్ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిర్ కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**ధారుర్ జూన్6,ప్రభాతవార్త :** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ....ధారుర్ మండలంలోని పలుచోట్ల తనిఖీలు చేస్తుండగా అంపల్లి చౌరాస్త వద్ద ట్రాక్టర్ టిఎస్ 34 జి 98800, అలాగే నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మరో ట్రాక్టర్ టిఎస్ 34 జి 6381 తనిఖీ చేయగా ఇసుకకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాల లేకపోవడంతో పోలీస్ స్టేషన్ తరలించి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు.

### వెంకటయ్యకు దళితరత్న అవార్డు రావడం అభినందనీయం

-ఉమ్మడి డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



పూడూరు మండల దేవనోనిగూడలో దళితరత్న అవార్డు గ్రహీత వెంకటయ్యను సన్మానిస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, తదితరులు

**పూడూరు, జూన్ 6, ప్రభాతవార్త :** సమాజసేవకు అంకితమైన ఎ వెంకటయ్యకు దళితరత్న అవార్డు రావడం అభినందనీయమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళితరత్న అవార్డు గ్రహీత వెంకటయ్యను మంగళవారం పూడూరు మండలంలోని దేవనోనిగూడలో వివిధ గ్రామాల నాయకులతో కలిసి శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా,ప్రజా సేవలో భాగంగా విద్యా,వైద్యం,సామాజిక రంగంలో ప్రజలను చైతన్యవంతులను చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డులకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వెంకటయ్య ఎంపికవ్వడం సంతోషకరమన్నారు.సామాజిక సేవా రంగాల్లో పాల్గొనే వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి గుర్తింపునిస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, భాస్కర్‌రెడ్డి,వెంకట్‌రాంరెడ్డి,నర్సింలు,సిరాజ్,బాలమణి పాల్గొన్నారు.

## సన్మాన సభను జయప్రదం చేయండి

-జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాంచెందర్ యాదవ్

**పూడూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఈ నెల 8వతేదీన జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత,హైకోర్టు న్యాయవాది కడుమూరి ఆనందంను పరిగి పట్టణంలో సన్మానించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికారాబాద్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు,జాతీయ బిసి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భేరి రాంచెందర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.హైకోర్టు న్యాయవాది కడుమూరి ఆనందంకు జాతీయ అంబేద్కర్, దళత రత్న అవార్డులు వచ్చిన సందర్భంగా గురువారం సాయంత్రం 4గంటలకు పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా నుండి ఎబిఎస్ ఫంక్షన్‌హాలు వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఎబిఎస్ ఫంక్షన్‌హాలులో జరిగే సన్మానసభకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఎపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,స్థానిక ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్,మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్,మాజీ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి,కెఎస్ రత్నం తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని వివరించారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# తెలంగాణలో పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట

### -అన్ని రంగాల్లో తెలంగాణే నంబవర్ వన్

### -రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ జూన్6,ప్రభాతవార్త :** దేశాభివృద్ధికి పరిశ్రమలు మూలాదారమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సిఎం కెసిఆర్ పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేశారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలోని హిప్పో పాఠశాలలో మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఉమ్మడి నందిగామ,కొత్తూరు మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు....ఔత్సాహిక వంతులైన పారిశ్రామిక వేత్తలకు తెలంగాణలో పెట్టుబడ్డులు పెట్టడానికి సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ కృషి చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సాధించిన పురోగతిని చూసి దేశంలోని రాష్ట్రాలు తెలంగాణవైపు చూస్తుండటం గర్వకారణమన్నారు.విద్యావంతులైన నిరుద్యోగ యువతి యువతులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం సపలికృతమైందన్నారు.అన్ని రంగాలలో తెలంగాణ ప్రభుత్వం నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక,కొతూనతరు ఇంచార్జీ ఎంపిపి శోభాలింగం నాయక్,కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బి.లావణ్య,కొత్తూరు జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ,కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్ రెడ్డి, నందిగామ వైస్ ఎంపిపి ఎం.మంజుల ,నందిగామ తహసీల్దారు అబ్దుల్ రహమాన్, ఎంపిడివో బాల్ రెడ్డి,కొత్తూరు ఎంపిడివో శరత్ చంద్రబాబు,డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులా రెడ్డి,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,ఎంపిటిసిలు రాజు నాయక్, రవిందర్ రెడ్డి,చింతకింది రాజేందర్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మ్ డోలి రవిందర్, సర్పంచ్‌లు ఎనుగోండ రమేష్ గౌడ్,బ్యాగరి సత్తయ్య,నాయకులు బి.దేవేందర్ యాదవ్,పెంటనోళ్ల యాదగిరి,లింగం నాయక్,కళ్లెం నర్సింహారెడ్డి,గోవు రవికుమార్, మూడావత్ తులసిరాం,తోట భాస్కర్ ,ఆవుల ఆంజనేయులు ఇన్ముల్ నర్వ సర్పంచ్ అజేయ్,మిట్టు నాయక్,పారిశ్రామికవెత్తలు,ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలం



మాట్లాడుతున్న యం.రమేష్ మహరాజ్

### -కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాలాభివృద్ధి

### -ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఎందో చేసి చూపిస్తా

### -టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రమేష్ మహారాజ్

**పెద్దేముల్, జూన్ 6, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు యం.రమేష్ మహారాజ్ అన్నారు. హత్ సే హత్ జోడో కార్యాక్రమంలో భాగంగా మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ అధ్వర్యంలో పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, మంబాపూర్, రుక్మాపూర్, రెగొండి, తదితర గ్రామాలలో నిర్వహించిన కార్యాక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు యం.రమేష్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యం.రమేష్ మహరాజ్ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూంఇండ్లు తదితర వాటిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. పండించిన ధాన్యాన్ని ఇంతవరకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, కేసిఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు, పావలవడ్డి రుణాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ, ఇళ్లులేని నిరుపేదలకు ఇండ్లు, భూమిలేని నిరుపేదలకు ఇన్సూరెన్స్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. తాండూరు ప్రాంతం నుంచి తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని, అభివృద్ధి ఎందో చేసి చూపిస్తానని అన్నారు. జడ్‌పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ ఈ నెల 18న జరిగే యూత్ క్విజ్ పోటీలలో యువత పాల్గొన్ని తమ ప్రతిభను చాటాలని అన్నారు. రైతులను నిలువెల్లా దగా చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పె రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, మాజీ యంపిటిసి డి.రాజు, నాయకులు మంతటి బుగ్గయ్య, మైపూస్, కిరన్, వహీద్,మౌలానా, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయి: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయంలో పరిశ్రమలు ఇమ్మడిముమ్మడిగా లక్షాలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఇన్ఫోసిస్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీ 9 వేల మంది ఉద్యోగులతో ప్రారంభమై నేడు 42 వేల మందికి ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో మాదిరిగానే పారిశ్రామిక రంగం ఎంతో ఎత్తుకు ఎదిగిందని అన్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు 30 రోజుల్లోగా అనుమతులు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో చైర్మన్ మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఇన్ఫోసిస్ రీజనల్ మేనేజర్ వెంకటేశ్, సంస్థ ప్రతినిధులు లతసుబ్రమణ్యం, రాజశేఖర్ కటరం, ప్రసాద్ నల్ల, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు జి. బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులుశ్రీ కాశయ్య, తిలక్ నాయక్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఇన్ఫోసిస్ ఐటి కంపెనీలో మొక్కలు నాటి నీళ్ల పోస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

### యంనంపేట్‌లో ఐదు లక్షల నిధులతో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

పోచారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఐదు లక్షల రూపాయలతో నిర్మించదలిచిన భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ అర్ర సురేశ్ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నర్రీ ధనలక్ష్మి, నాయకులు నర్రీ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి



మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

**మేడ్చల్, జూన్ 6. ప్రభాతవార్త ః** మున్సిపల్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటియూసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యండి యూసఫ్, యజ్ బాలరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడ్చల్ పట్టణంలోని జంగ లక్ష్మయ్య కళ్యాణ మండపంలో 3వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఏఐటియూసి నిరంతర పోరాటం చేసి, వారి ఉద్యమానికి నాయకత్వం వహించిదని అన్నారు. మున్సిపల్ రంగంలో చాలీ చాలనీ వేతనాలతో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి కనీస వేతనాన్ని రూ 26 వేలు అందించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేస్తామని ఉద్యమ సహాయంలో హమి ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇంతవరకు అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 10 వ పీఆర్సీ వేతన సవరణ అమలు చేయకపోతే నిరసనలు చేపడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మున్సిపల్ కార్మిక సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఏసురత్నం, వెంకటేశ్వర్లు, నాయకులు నర్సింహ, చంద్రయ్య, వెంకటయ్య, నర్సింగ్‌రావు, కిషన్, స్వామి, శేఖర్, రాములు, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మేడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**యాచారం, జూన్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మేడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీవో శాంతిశ్రీ, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం అందించడంతో పాటు ఆట, పాట ద్వారా విద్యనందిస్తారని, ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని రకాల వర్ క్ బుక్స్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శివలీల రమేష్, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమ దృశ్యం

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షాలు నేరవేరలేదు

-ఎమ్మెల్యే ఈటల రాజేందర్

-అవుశాపూర్‌లో ఎంపిపి వైయస్ఆర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘనంగా సన్మానం




అవుశాపూర్‌లో జరిగిన ఉద్యమకారుల సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షాలకు అనుగుణంగా పాలన జరగడం లేదని బీజేపీ నేత హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజలను వంచించి పాలన చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌యని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమాల పునాది మీద ఏర్పడింది. కేసీఆర్ ఉద్యమంలో చెప్పిన మాటలు ఒక్కటి అమలు చేయడం లేదు, హక్కులను స్వేచ్ఛను హరిస్తూ వేస్తు ధర్నా చౌక్ ఎత్తివేసిన ఘనుడు కేసీఆర్‌యని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం జరిపిన నాయకులు, కార్యకర్తలను ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ పాలనలో ఎవరు గొంతెత్తి ప్రశ్నించిన పట్టించుకోకుండా కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులతో పాటు జర్నలిస్టులకు ప్రశంస పత్రంతో పాటు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో పాటు పాశం యాదగిరి, అందె అవుశాపూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉద్యమ నాయకులు మారం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, మాజీ సర్పంచ్ బి. సత్తయ్య, మాజీ ఎంపీటీసీ రమేష్, వై. మశ్చేందర్ రెడ్డి, కే. మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేవెళ్ల పట్టణ అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి

-పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు



చేవెళ్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడుగా జూకన్నగారి జైపాల్‌రెడ్డికి నియకమక పత్రాన్ని అందజేస్తున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 6, ప్రభాతవార్త** బిఆర్ఎస్ చేవెళ్ల పట్టణ అద్యక్షుడుగా చేవెళ్ల గ్రామానికి చెందిన జూకన్నగారి జైపాల్‌రెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.బిఆర్ఎస్ చేవెళ్ల పట్టణ అద్యక్షుడుగా జూకన్నగారి జైపాల్‌రెడ్డికి నియమకపత్రాన్ని మంగళవారం చేవెళ్ల ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీని గ్రామ స్థాయిలో పటిష్టం చేసేందుకు శాయశక్తుల కృషి చేయాలన్నారు.పార్టీకి కార్యకర్తలే పట్టని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి పాటుపడాలన్నారు.చేవెళ్ల పట్టణంలో పార్టీని మరింత బలోపేతనం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తామని చేవెళ్ల పట్టణ నూతన అద్యక్షుడు జూకన్నగారి జైపాల్‌రెడ్డి అన్నారు. తనపై నమ్మకంతోపదవిని కట్టబెట్టినందుకు పార్టీని ముందుకు తీసుకుపోతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గ యూత్ అద్యక్షుడు రవికాంత్‌రెడ్డి, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, కావడి తిరుపతిరెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డి,దండు సత్తి, అలూరు వెంకటేష్, మల్కాపూర్ రవి, నరేందర్, కుమార్, పులపల్లి మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

## పాతకొడంగల్‌లో బడిబాట కార్యక్రమం



పాతకొడంగల్‌లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు

**కొడంగల్,జూన్ 6ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్‌లో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ అద్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అందులో భాగంగా నాణ్యమైన విద్యను అందిస్తు మధ్యాహ్న భోజన సదుపాయం,ఉచిత పాఠ్యపుస్తకాలు,దుస్తులను అందించడం జరుగుతుందన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో గల సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య తదితరులున్నారు.

## మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వాణీయాదవ్‌కు సన్మానం



మార్కెట్‌కమిటీ వైస్‌చెర్మెన్‌ను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ చెర్మన్

**కొడంగల్,జూన్ 6ప్రభాతవార్త** కొడంగల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చెర్మేన్‌గా ప్రమాణస్వీకారం చేసిన ఆర్.వాణీమధుసుదన్‌యాదవ్‌ను నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ చెర్మేన్ శ్యాసం రామకృష్ణ సన్మానించారు.మంగళవారం కొడంగల్‌లో అమె స్వగృహంలో పూలమాల,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొడంగల్ మార్కెట్‌కమిటీ వైస్‌చెర్మేన్‌గా రైతులకు సేవలు అందిస్తు మార్కెట్‌కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, బిచ్చప్ప,రమేష్, మంజుల యాదవ్,బండిగోపాల్ తదితరులు ఉన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,జూన్ 6ప్రభాతవార్త :** రాజీ మార్గమే రాజమార్గంగా ఈనెల 10న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రవిగౌడ్ అన్నారు.మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతు చిన్న చిన్న తగాదాలు,మనస్పర్ధలతో కోర్టుల చుట్టూ తిరుగుతు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీ మార్గమే రాజమార్గంగా ఇరుపక్షాల రాజీతో పరిష్కారానికి అమోదయోగ్యమైన కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఇందుకుగాను మీ మీద కానీ,మీకు తెలిసిన వాళ్ళ మీద కానీ,మీ బంధువులపైనా ఏవైనా నమోదైన కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.రాజీ చేసుకునే ఇరువర్గాల వారు జూన్ 6 నుంచి 10వ తేదిలోపు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కకు హజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఇరువర్గాల రాజీ మేరకు కేసును కాంప్రమైజ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసుల్లో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలు,చీటింగ్ కేసులు,చిట్‌ఫండ్ కేసులు,భూతగాదాలకు సంభందించిన కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.అలాగే వివాహ బంధానికి సంభందించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు,అక్రమ రవాణ (ఇసుక,మట్టి,కలప,మద్యం),పేకాట,లాక్‌డౌన్ కేసులతో పాటు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులు,కుటుంబ తగాదాలు,గుట్కా విక్రయాలు,తరలింపు తదితర కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని కేసును క్లోజ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.దీనికోసం ఫిర్యాదుదారుడు,నేరస్తుడు ఇద్దరు తమ ఆధార్‌కార్డులను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు రావాల్సి ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గౌడవెల్లిలో మౌలిక వసతుల కల్పనకు కృషి

-మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి

**మేడ్చల్, జూన్ 6. ప్రభాతవార్త ః** గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తున్నానని మేడ్చల్ మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో రూ. 2 లక్షల మండల పరిషత్ నిధులతో చేపడుతున్న అంతర్గత మురికి కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. తనను గెలిపించిన ప్రజలకు శక్తివంచన లేకుండా సేవలు అందించేందుకు నిరంతరం పాటుపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ పెంటమ్మ, మాజీ ఎంపిటిసి లావణ్య, మాజి సర్పంచ్ జగన్‌రెడ్డి, వార్డు సభ్యులు సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, జ్యోతిరెడ్డి, సదానందగౌడ్, మల్లికార్జున్, నారాయణ, రాజు గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, కవిత, నారాయణ, యుగపతి తదితరులు పాల్గొన్నారు.



గౌడవెల్లిలో అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి